ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 10.11.2025 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. లువాండాలోని అంగోలా జాతీయ అసెంబ్లీలో పార్లమెంటు సభ్యులను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు ప్రసంగిస్తారు.

2. కేంద్ర సహకార శాఖ మంత్రి అమిత్ షా ఈ రోజు న్యూఢిల్లీలో 'కో-ఆప్ కుంభ్ 2025' అంతర్జాతీయ సదస్సును ప్రారంభిస్తారు.

3. బీహార్‌లో రేపు జరిగే రెండవ, చివరి దశ అసెంబ్లీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. 20 జిల్లాల్లోని 122 నియోజకవర్గాలకు ఎన్నికలు జరుగుతాయి.

4. తెలంగాణలో ప్రముఖ కవి , గేయ రచయిత అందెశ్రీ ఈ ఉదయం హైదరాబాద్‌లో మరణించారు.

**PRESIDENT - ANGOLAN**

ఈరోజు లువాండాలోని అంగోలా జాతీయ అసెంబ్లీలో పార్లమెంటు సభ్యులను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ అంగోలాతో పార్లమెంటరీ సహకారాన్ని పెంచుకోవాలని ఆశిస్తున్నట్లు రాష్ట్రపతి చెప్పారు. పరస్పర మార్పిడి ద్వారా ప్రజాస్వామ్య సంస్థలు ఒకరి అనుభవాల నుండి మరొకరు నేర్చుకోవాల్సిన అవసరం ఉందని రాష్ట్రపతి ఉద్ఘాటించారు. రాష్ట్రపతి ముర్ము అంగోలాలోని భారతీయ సమాజ సభ్యులతో

కూడా సంభాషిస్తారు. అంగోలా అధ్యక్షుడు జోవో లౌరెంకోతో రాష్ట్రపతి నిన్న విస్తృత చర్చలు జరిపారు.

**NSD**

**PM-BHUTAN VISIT:**

ప్రధానమంత్రి నరేంద్రమోది రేపటి నుంచి రెండు రోజుల పాటు భూటాన్ లో పర్యటిస్తారు . తన పర్యటన సందర్భంగా ప్రధానమంత్రి , భూటాన్ రాజు జిగుమే కేసర్ నామ్గేల్ వాంగ్ చుక్ తో కలిసి 1,200 మెగావాట్ల punat sangchu జల విద్యుత్ ప్రాజెక్టు రెండో దశకు ప్రారంభోత్సవం చేస్తారు. భారత్, భూటాన్ దేశాలు , సంయుక్తంగా ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేశాయి. భూటాన్ నాలుగవ రాజు జిగ్మే సింగే వాంగ్చుక్ 70వ జన్మదిన వేడుకలకు కూడా నరేంద్రమోదీ హాజరవుతారు. ప్రధానమంత్రి షేరింగ్ tobgayతో సమావేశం అవుతారు. Thimpu లో భౌగోళిక శాంతి ప్రార్థనల ఉత్సవాల్లో పాల్గొంటారు. గౌతమ బుద్ధుడి పవిత్ర అవశేషాల వద్ద ప్రార్థనలు చేస్తారు. ప్రధానమంత్రి పర్యటన ద్వారా ఇరుపక్షాలు ద్వైపాక్షిక సంబంధాలను మరింతగా పటిష్ట పరుచుకునేందుకు, విస్తరిం చుకునేందుకు గల అవకాశాల గురించి చర్చిస్తారని , ప్రాంతీయ అంతర్జాతీయ అంశాల పై చర్చలు జరుపుతారని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలియజేసింది.

**NSD**

**SHAH CO-OP KUMBH**

కేంద్ర సహకార శాఖ మంత్రి అమిత్ షా ఈ రోజు న్యూఢిల్లీలో 'కో-ఆప్ కుంభ్ 2025' అంతర్జాతీయ సదస్సును ప్రారంభి స్తారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సును పట్టణ సహకార బ్యాంకులు, పరపతి సొసైటీల జాతీయ సమాఖ్య, కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. కలలను డిజిటలైజ్ చేయడం - కమ్యూనిటీలను సాధికారపరచడం అనే ఇతివృత్తంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. విధాన నిర్ణేతలు, సహకార నాయకులు, ప్రపంచ క్రెడిట్ యూనియన్ల మండలి , గ్రీన్‌స్టోన్ ఫార్మ్ క్రెడిట్ సర్వీసెస్ నుండి అంతర్జాతీయ నిపుణుల భాగస్వామ్యం ఇందులో ఉంటుంది. ఈ సదస్సు 2025 అంతర్జాతీయ సహకార సంవత్సరాన్ని కూడా జరుపుకుంటుంది.

**NSD**

**SHIVRAJ - ODIDSHA VISIT**

కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈరోజు ఒడిశా లో పర్యటిస్తారు. రైతుల ఆదాయాన్ని పెంచడం , పోషకాహార భద్రతను కాపాడడం, రాష్ట్రంలో సహజ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం వంటి పలు కార్యక్రమాలలో పాల్గొంటారు. మాండియా దిబాసా అనే మిల్లెట్ డే కార్యక్రమం ప్రారంభో త్సవంలో చౌహాన్ పాల్గొంటారు. ఈ సందర్భంగా రాష్ట్రం లోనూ, దేశంలోని మిగిలిన ప్రాంతాలలో చిరు ధాన్యాల ఉత్పత్తి, ప్రాసెసింగ్, వినియోగాన్ని ప్రోత్సహించడానికి కేంద్రం చేపట్టిన కార్యక్రమాలను ఆయన వివరిస్తారు. అనంతరం మంత్రి కటక్‌లోని సదర్ ప్రాంతం లో పంట క్షేత్రాలను పరిశీలిస్తారు. రైతులతో ప్రత్యక్ష సంభాషణలు నిర్వహిస్తారు. కీలకమైన జాతీయ వ్యవసాయ కార్యక్రమాల అమలును బలోపేతం చేయడంపై భారత వ్యవసాయ పరిశోధన మండలి ICAR, - కేంద్ర వరి పరిశోధనా సంస్థ లో జరిగే ఉమ్మడి వ్యూహాత్మక సమావేశంలో కూడా శివరాజ్ సింగ్ చౌహన్ పాల్గొంటారు.

**NSD**

**COP-30**

COP-30 అనే 30వ UN వాతావరణ మార్పు సమావేశం ఈరోజు బ్రెజిల్‌లోని బెలెమ్‌లో ప్రారంభం కానుంది . ఇది గ్లోబల్ సౌత్‌కు ఒక మలుపు అవుతుందని ఆశిస్తున్నారు. ఈ సమావేశంలో సభ్య దేశాలు పారిస్ ఒప్పందం , వాతావరణ ఆర్థిక సహాయం , అనుసరణ ప్రణాళికలను అమలు చేయడంపై దృష్టి సారిస్తాయి.

**NSD**

**BIHAR-POLLS**

బీహార్‌లో రేపు జరిగే రెండవ, చివరి దశ అసెంబ్లీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. 20 జిల్లాల్లో ని 122 నియోజకవర్గాలకు ఎన్నికలు జరుగు తాయి. 136 మంది మహిళల తో సహా 1,302 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని 3 కోట్ల 70 లక్షలకు పైగా ఓటర్లు నిర్ణయించనున్నారు. భద్రతా కారణాల దృష్ట్యా సాయంత్రం 5 గంటలకు 7 నియోజకవర్గాల లో

పోలింగ్ ముగుస్తుంది. అయితే మిగిలిన నియోజకవర్గాల్లో ఓటింగ్ ఉదయం 7 గంటలకు ప్రారంభమై సాయంత్రం 6 గంటలకు ముగుస్తుంది. మహిళా సాధికారత సందేశాన్ని అందించడానికి, 595 పోలింగ్ కేంద్రాలను పూర్తిగా మహిళా పోలింగ్ సిబ్బంది నిర్వహిస్తారు . 21 పిడబ్ల్యుడి పోలింగ్ బూత్‌లను వికలాంగులు నిర్వహిస్తారు. అదనంగా , 316 మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ నెల 14న ఓట్ల లెక్కింపు చేపడతారు.

**NSD**

**BY-ELECTIONS:**

7 రాష్ట్రాల్లో ఉన్న ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలకు కూడా రేపు ఉప ఎన్నికలు జరుగుతాయి. జమ్మూ కాశ్మీర్‌లోని బుద్గామ్ , నగ్రోటా , రాజస్థాన్‌లోని అంటా , జార్ఖండ్‌లోని ఘట్సిలా, తెలంగాణలోని జూబ్లీ హిల్స్ , పంజాబ్‌లోని తర్న్ తరణ్ , మిజోరాంలోని డంపా , ఒడిశాలోని నువాపాడా నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు జరుగుతాయి . బీహార్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు నవంబర్ 14న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

**NSD**

**EMINENT-POET DIED**

తెలంగాణలో ప్రముఖ కవి, గేయ రచయిత అందెశ్రీ ఈ ఉదయం హైదరాబాద్‌లో మరణించారు. ఆయన వయసు 64 సంవత్సరాలు. తన ఇంటిలోనే తీవ్ర అనారోగ్య సమస్యలు తలెత్తడంతో నగరంలోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అయితే, చికిత్స పొందుతూ ఆయన మరణించారు. 1961లో సిద్దిపేట జిల్లాలోని రెబర్తి గ్రామంలో అందె యెల్లన్నగా జన్మించిన అందెశ్రీ తెలుగు సాహిత్యంలో ప్రసిద్ధి పొందిన కవులలో ఒకరిగా గుర్తింపు పొందారు . ఆయన రాసిన "జయ జయహే తెలంగాణ" గేయం ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో లక్షలాది మందిని ఏకతాటిపైకి తెచ్చింది. దీనిని అధికారిక రాష్ట్ర గీతంగా స్వీకరించారు. తెలంగాణ ఉద్యమం, సాహిత్యానికి ఆయన చేసిన కృషికి గుర్తింపుగా, కాకతీయ విశ్వవిద్యాలయం ఆయనకు గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు, కేంద్ర బొగ్గు గనుల మంత్రి

కిషన్ రెడ్డి , పలువురు రాజకీయ నాయకులు , ప్రముఖులు ఆయన మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

**NSD**

**FARIDABAD-EXPLOSIVE**

హర్యానాలోని ఫరీదాబాద్ లో పెద్ద మొత్తంలో పేలుడు పదార్థాలు, ఆయుధాలు, మందుగుండు సామగ్రిని జమ్మూ కాశ్మీర్, హర్యానా పోలీసుల బృందం స్వాధీనం చేసుకుంది. ఈ సందర్భంగా ఫరీదాబాద్ పోలీస్ కమిషనర్ సతేందర్ కుమార్ గుప్తా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... హర్యానా పోలీసులు, జమ్మూ & కాశ్మీర్ పోలీసుల ఉమ్మడి గాలింపు చర్యలో భాగంగా నిందితుడు డాక్టర్ ముజమ్మిల్‌ను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మందుగుండు, ఆయుధాలు, ఇతర నేర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

**బైట్ ... SATENDRA-GUPTA-CPFRIDABAD**

**NSD**

**IMD**

మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్‌లలో వచ్చే రెండు రోజుల పాటు చలిగాలులు వీస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. దక్షిణ హర్యానా , వాయువ్య భారత్, ఉత్తర, మధ్య మహారాష్ట్రలోని మైదానాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీల సెల్సియస్ తక్కువగా ఉంటాయని తెలిపింది. రాబోయే 2 నుంచి 3 రోజుల్లో దేశంలోని ఈశాన్య ప్రాంతంలో కనిష్ట ఉష్ణోగ్రత 2 నుంచి 3 డిగ్రీల సెల్సియస్ తగ్గుతుందని అంచనా వేసింది. తమిళనాడు , కేరళ, మాహేలో ఈరోజు తేలికపాటి నుంచి మితమైన వర్షాలు , ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని IMD తెలిపింది.

**NSD**

**FIDE**

భారత గ్రాండ్‌మాస్టర్ కార్తీక్ వెంకటరామన్ గోవాలోని పనాజీలో జరు గుతున్న FIDE ప్రపంచ చదరంగ కప్ 2025లో నాల్గవ రౌండ్‌కు చేరుకున్నా రు. ఉత్కంఠభరితమైన టైబ్రేకర్‌లో

రొమేనియన్ గ్రాండ్‌మాస్టర్ బోగ్డాన్-డేనియల్ డీక్‌ను ఆయన ఓడించారు. దీంతో, కార్తీక్ నాల్గవ రౌండ్‌లో మరో నలుగురు భారతీయ ఆటగాళ్ళు-అర్జున్ ఎరిగైసి , ఆర్ ప్రజ్ఞానంద, పి హరికృష్ణ, ప్రపంచ జూనియర్ ఛాంపియన్ వి ప్రణవ్-ల సరసన చేరారు.

**NSD**

**PRESIDENT ANGOLAN**

President Droupadi Murmu is scheduled to address the Angolan Parliamentarians at their National Assembly in Luanda today. The President had said that, as the world's largest democracy, India hopes to enhance parliamentary cooperation with Angola. She had stressed upon the need for the democratic institutions to learn from each other's experience through mutual exchanges. President Murmu will also interact with the members of Indian Community in Angola. The President had yesterday held wide ranging discussions with Angolan President João Lourenço.

**ANKIT DP-I 10.11.2025**

**SHAH CO-OP KUMBH**

Union Minister of Cooperation Amit Shah will inaugurate the 'Co-op Kumbh 2025', an International Conference on the Urban Cooperative Credit Sector, in New Delhi this morning. The two-day conference is being jointly organised by the National Federation of Urban Co-operative Banks and Credit Societies (NAFCUB) and the Ministry of Cooperation. The theme of the conference is Digitalising Dreams - Empowering Communities.

The event aims to empower communities and strengthen the cooperative foundation of financial inclusion in the country through dialogue, innovation, and a shared vision. It will see participation from policymakers, cooperative leaders, and international experts from the World Council of Credit Unions and GreenStone Farm Credit Services. The conference also also celebrates the International Year of Cooperatives 2025.

<><>**ANKIT/ 0910 HRS**

**SHUKLA:: JAIRAJ MP-I 10.11.2025**

**FUR. REV. BIHAR POLLS**

All arrangements have been put in place for second and final phase

of assembly elections in Bihar. 122 constituencies spread over 20 districts will go to polls in this phase tomorrow. More than 3 crore 70 lakh voters will decide the fate of one thousand 302 candidates including 136 women. The voting will begin at 7 am and will conclude at 6 in the evening, except for 7 constituencies, where it will end at 5 pm for security reasons. Director General of Police Vinay Kumar said that, from a security point of view, the borders adjoining Nepal and the inter-state borders with Uttar Pradesh, West Bengal, and Jharkhand have been sealed and regular patrolling is underway. The operation of the Maitri Express train service between Jainagar, Madhubani and to Janakpur in Nepal has been suspended till the completion of polling. Election Commission has established a state-of-the-art Control and Command Centre at the Chief Electoral Officer's office in Patna to oversee the entire election process. Similar control rooms have also been set up in all 20 district headquarters. To convey the message of women's empowerment, 595 polling stations will be managed entirely by women polling staff, while 21 PwD polling booths will be operated by differently-abled personnel. Additionally, 316 model polling stations have been established.

**DHARMENDRA KUMAR RAI/PATNA/MAIL/0718**
**SHUKLA MP-II 10.11.2025**

**COP 30**

The 30th UN Climate Change Conference, or COP30, will begin today in Belém, Brazil, with hopes it will be a turning point for the Global South. Talks will focus on implementing the Paris Agreement, climate finance, and adaptation plans, as countries move from promises to action. This is the first COP where the full Paris policy cycle is in effect.

India will highlight its clean energy progress, having reached its 50% non-fossil power target ahead of schedule, while pushing for practical adaptation indicators. Brazil's presidency has urged nations to "shift from negotiation to delivery." The summit also saw the launch of the Tropical Forests Forever Facility to reward forest conservation, with India joining as an observer. Scientists warn the 1.5°C limit will be temporarily breached, adding urgency to global climate action.

**JIGYASA/NET/0708**

**SHUKLA MP-I 10.11.2025**

**PM-BHUTAN VISIT**

Prime Minister Narendra Modi will be on a two-day visit to Bhutan beginning tomorrow. During the visit, Mr Modi and King of Bhutan, Jigme Khesar Namgyel Wangchuck will inaugurate the one thousand twenty mega watt Punatsangchhu-II Hydroelectric Project. The project is jointly developed by India and Bhutan. The Prime Minister will attend the celebrations dedicated to the 70th birth anniversary of Fourth King of Bhutan, Jigme Singye Wangchuck and also meet his counterpart Tshering Tobgay.

Mr Modi will participate in the Global Peace Prayer Festival and offer prayers to the Holy Relics at Tashichhodzong in Thimphu. The External Affairs Ministry said that the Prime Minister's visit will provide an opportunity for both sides to deliberate on ways to further enhance and strengthen bilateral partnership, and exchange views on regional and wider issues of mutual interest.

**CB/RISHU/SAUMYA/0440**

**SHUKLA MP-I 10.11.2025**

**SHIVRAJ - ODIDSHA VISIT**

Union Agriculture and Farmers' Welfare Minister Shivraj Singh Chouhan will visit Odisha today to participate in key programmes on enhancing farmers' income, ensuring nutritional security, and promoting natural farming practices in the state. Mr Chouhan will attend the inaugural session of the Mandia Dibasa or Millet Day programme as the Chief Guest. He will highlight the Centre's initiatives on this occasion to encourage the production, processing, and consumption of millets across the state and the rest of the country. Agriculture Minister will then visit the Sadar region of Cuttack to conduct field visits and hold direct interactions with farmers. He will also participate in a joint strategic meeting at the ICAR - Central Rice Research Institute on strengthening the implementation of key national agricultural initiatives.

**CB/ADARSH/0630**

**MANOGYAN DP-I 10.11.2025**

**FARIDABAD-EXPLOSIVE**

In a major breakthrough, a team of Jammu and Kashmir and Haryana police have recovered a large cache of explosives, weapons and ammunition from Faridabad in Haryana. Briefing media today, Faridabad Police Commissioner Satender Kumar Gupta said it is an ongoing joint operation between Haryana police and J&K police and an accused Dr Muzammil has been nabbed.

https://x.com/ANI/status/1987759420974235689?s=20

He said, one assault rifle with 3 magazines and 83 live rounds, one pistol with 8 live rounds, two empty cartidges, two additional magazines, 8 large suitcases, 4 small suitcases and a bucket from which around 360 kgs of inflammable material has been recovered.

https://x.com/ANI/status/1987760683321041067?s=20

The massive arms recovery was made days after police arrested a Kashmiri doctor from Saharanpur, Uttar Pradesh for allegedly putting up posters supporting terror outfit Jaish-e-Mohammed in Srinagar.

**<><>ANUPAM/1136**

**MANOGYAN:: KAMINI DP-I 10.11.2025**

**EMINENT-POET DIED**

Eminent Poet and lyricist Ande Sri, author of the iconic Telangana State Song … 'Jaya Jayahe Telangana' passed away in Hyderabad this morning. He was 64. He was taken to the Gandhi Hospital in the city, after developing severe health complications at his residence. However, he passed away while being treated. Born in Rebarthi village of Siddipet district in 1961 as Ande Yellanna, Ande Sri became one of the most celebrated figures in Telugu literature. He penned "Jaya Jayahe Telangana," which became the rallying cry of millions during the movement for separate statehood and has been adopted as the official State Anthem. In recognition of his monumental contributions to the Telangana movement and literature, Kakatiya University conferred an honorary doctorate upon him. Recently, the Telangana state government honoured him with a cash award of One crore rupees, during the state Formation Day celebrations. Chief Minister A Revanth Reddy, Union Coal Mines Minister Kishan Reddy and top leaders across political parties expressed deep shock over his demise.

**<><><>LAKSHMI/HYDERABAD/MAIL/1208 HRS**

**SHUKLA MP-I 10.11.2025**

**IMD-WEATHER**

India Meterological Department (IMD) has said that cold wave conditions will to prevail Madhya Pradesh, Chhattisgarh and Jharkhand for next two days. It said, night temperatures will be below normal by about 2 to 4° Celcius over south Haryana and isolated plains of northwest India and North Madhya Maharashtra during next three to four days. IMD has forecast for fall in minimum temperature by 2 to 3° Celcius over Northeastern part of the country during next 2 to 3 days. Light to moderate rainfall and thunderstorm is expected in Tamil Nadu, Kerala and Mahe today.

**ANUPAM/0723**